ఊరురా జ్వర సర్వే

కోనరావుపేట, ఆగస్టు 8: మండలం లోని మామిడిపల్లి, బావుసాయిపేట తదితర గ్రామాల్లో గురువారం ఇంటింటా జ్వర సర్వే నిర్వహించారు. సిబ్బంది ఇంటింటికీ వెళ్లి జ్వర బాధితుల వివరాలు సేకరించారు. ఇక్కడ కార్యదర్శి సతీశ్, ఏఎన్ఎం వరల క్ష్మి, ఆశ కార్యకర్తలు సుజాత, జ్యోతి, బాబాయ్ ఉన్నారు.

హైకోర్టు అడ్వొకేట్ జనరల్‌ను కలిసిన న్యాయవాదులు

ఏజీకి వినతిపత్రం ఇస్తున్న లాయర్లు

గాంధీ చౌక్, ఆగస్టు 8: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డిని హైదరాబాద్‌లో గురువారం సిరిసిల్ల న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిశారు. సివిల్ కేసుల్లో పోలీసులు జోక్యం చేసుకుని అక్రమ కేసులు పెడుతున్నారని, కోర్టు ఇంజక్షన్ అర్డర్లను నిర్లక్ష్యం చేస్తున్నారని వినతిపత్రం అందించారు. అడ్వొకేట్ జనరల్ సానూకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఇక్కడ తెలంగాణ న్యాయవాదుల ఫెడరేషన్ అధ్యక్షులు కొండాల్‌రెడ్డి, బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, బార్ కౌన్సిల్ మెంబర్లు విష్ణువర్ధన్‌రెడ్డి, భుజగంరావు, అనంతసేనారెడ్డి, కొండారెడ్డి, న్యాయవాదులు ఆడెపు వేణు,వెంకటి, తిర్మల్‌గౌడ్, భాస్కర్, ర వీందర్‌రావు, రమాకాంత్, కోడి లక్ష్మణ్, నాగరాజుగౌడ్, విష్ణు, హరి కృష్ణ, గోవర్ధన్, కిషన్, సదానందం, విద్యాసాగర్‌రావు, తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సిరిసిల్ల క్రీడాకారుడి ప్రతిభ

సిరిసిల్ల టౌన్, ఆగష్టు 8: సిరిసిల్లకు చెందిన క్రీడాకారుడు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో సత్తాచాటి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. ఈ మేరకు గురువారం సరూర్‌నగర్ హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి జావలిన్ డే పోటీల్లో సిరిసిల్ల నుంచి పాల్గొన్న కనికరపు తిరుపతి సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిక్కాల రామారావు, ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్ తిరుపతిని అభినందించారు. భవిష్యత్‌లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
CHANGE OF NAME
★I, LAKKIREDDY DINARANI W/o.RAJENDER REDDY LAKKIREDDY, (Old name) R/o. H.No:3-1-16, Gambhiraopet (V & M), Rajanna Siricilla (Dist), I, have changed my name as LAKKIREDDY DEENARANI W/o. RAJENDER REDDY (New name)
NTZ-340091

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
ముంబ్యాలా: 91827 77676, అసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న పంచాయతీ కార్మికులు

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె చేస్తాం

కలెక్టరేట్, ఆగస్టు 8:ప్రభుత్వం పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించుకుంటే నిరవధిక సమ్మె చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎగమంటి ఎల్లారెడ్డి, కోడం రమణ, పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్యాల నర్సయ్య, అన్నల్‌దాస్ గణేశ్ తేల్చిచెప్పారు. కనీస వేతనం అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్ర మాద బీమా, హెల్త్ కార్డులు తదితర సౌ కర్యాలు కల్పించాలనే డిమాండ్లతో గురు వా రం 'ఒక్కరోజు సఫాయి బంద్' పేరిట ఉద యం నుంచి సాయంత్రం వరకు జిల్లా కలెక్టరేట్ వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ ఎండనక, వాననక నిర్విరామంగా శ్రమి స్తున్న పంచాయతీ సిబ్బంది సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపడం బాధాకరమన్నారు. కార్మికుల సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వానికి వినిపించడంలో భాగంగానే ఒక్కరోజు స మ్మె చేపట్టామని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జీపీ ఎంప్లాయీస్, వర్కర్స్ సిరిసిల్ల జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, వర్కోలు మల్లయ్య, నారాపురం నర్సయ్య, అంజయ్య, లక్ష్మణ్, శ్రీనివాస్, గంగరాజు, శేఖర్, అనిల్, మహేశ్, వెంకటేశ్, రవి, భిక్షపతి, నర్సయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేతగాకే ఆరోపణలు

- అభివృద్ధి ప్రదాత కేటీఆర్‌ను విమర్శిస్తే ఊరుకోం
- కాంగ్రెస్ నాయకులకు సత్తా ఉంటే నిధులు తేవాలి
- బీఆర్ఎస్ నాయకుల ధ్వజం

ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ముస్తాబాద్, అగస్టు 8: అభివృద్ధి చేయడం చేతగాని కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి కేటీఆర్‌పై నోరుపారేసుకుంటున్నారని బీఆర్ఎస్ ముస్తాబాద్ పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహారెడ్డి, బీసీ యూత్ నేత శీలం స్వామి మండిపడ్డారు. గురువారం ముస్తాబాద్‌లోని బీఆర్ఎస్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో వారి పార్టీ అధికారంలో ఉన్నందునా సత్తాఉంటే నిధులు తేవాలని సవాల్ విసిరారు. అంతేగాని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్యపై ఏకవచనంతో విమర్శలు చేయడం విడ్డూరమన్నారు. అధికారం కాంగ్రెస్ సొత్తు కాదన్నారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి ఆ పార్టీ నాయకులకు నేర్పించే సంస్కారం ఇదేనా అని నిలదీశారు. ఇప్పటికైనా అనవసర ఆరోపణలు మాని అభివృద్ధిపై దృష్టిపెట్టాలని హితవు పలికారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపల్లి సురేందర్‌రావు, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, నాయకులు తాళ్ల రాజు, శాడ శ్రీనివాస్, కోడె శ్రీనివాస్ యాదగిరి, సతీశ్, దొరగొల్ల బాలయ్య, వెంకటేశ్, శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

మోసం చేసినోళ్లే విమర్శలా..

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 8: బోరుబావుల పేరిట అనేక మంది రైతులను మోసం చేసిన కాంగ్రెస్ నేత కొమిరిశెట్టి తిరుపతి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యను విమర్శించడం విడ్డూరంగా ఉందని ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాశ్ ఆక్షేపించారు. గురువారం ఎల్లారెడ్డిపేటలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల కోసం, తెలంగాణ కోసం అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఆగయ్యకు ఉందని గుర్తు చేశారు. అలాంటి వ్యక్తిపై ఇష్టారీతిన రీతిన విమర్శలు చేస్తే గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు ఎండ్ల సందీప్, నాయకులు నమిలికొండ శ్రీనివాస్, చందనం శివ, ఎడ్ల లక్ష్మణ్, వెంకటేశ్, సీత్యానాయక్, వెంకట్‌రెడ్డి, తిరుపతినాయ క్, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, శ్రీకాంత్, బాలయ్య, పవన్, శంకర్, భూమయ్య, నర్సింలు తదితరులు ఉన్నారు.

'స్వచ్ఛదనం-పచ్చదనం'లో భాగస్వాములుకండి

- అదనపు ఎస్పీ చంద్రయ్య

బోయినపల్లి: ఠాణా ఆవరణలో రోడ్లను శుభ్రం చేస్తున్న అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, సిబ్బంది

బోయినపల్లి, ఆగస్టు 8: స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములుకావాలని అడిషనల్ ఎస్పీ చంద్రయ్య పిలుపునిచ్చారు. గురువారం బోయినపల్లి ఠాణాను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో కలిసి స్టేషన్ ఆవరణలోని రోడ్లను శుభ్రం చేశారు. ఆటో డ్రైవర్లు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని సూచించారు. వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ పృథ్వీధర్‌గౌడ్ ఉన్నారు.

పరిశుభ్రతపై దృష్టిపెట్టాలి: డీపీవో

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 8: ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై దృష్టిపెట్టాలని డీపీవో వీరబుచ్చయ్య సూచించారు. గురువారం హరిదాస్‌నగర్ ప్రాథమికోన్నత పాఠశాల, మురుగు కాల్వను పరిశీలించారు. స్కూల్‌లో మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఇక్కడ జిల్లా వైద్యాధికారి వసంత్‌రావు, ఎంపీడీవో సత్తయ్య తదితరులు ఉన్నారు.

ఎల్లారెడ్డిపేట: మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీపీవో వీరబుచ్చయ్య

చందుర్తి (రుద్రంగి)ఆగస్టు 8:స్వచ్ఛ ధనం-పచ్చదనంలో భాగంగా రుద్రంగి రామకృష్ణాపూర్ కాలనీలో డ్రైనేజీని శుభ్రం చేశారు. రుద్రంగి గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ నటరాజ్, సిబ్బంది ఉన్నారు.

చందుర్తి,ఆగస్టు8: స్వచ్ఛదనం-పచ్చ దనంలో భాగంగా చందుర్తి ఠాణా ఆవరణ లో సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పారిశుధ్య చర్యలు చేపట్టారు. చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం మొక్కలు నాటారు. ఇక్కడ ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బంది ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, ఆగస్టు 8: తంగళ్లపల్లి ఠాణాలో ఎస్ఐ సుధాకర్‌తోపాటు పోలీసు సిబ్బంది పోలీసుస్టేషన్ పరిసరాలను శుభ్రం చేశారు. గడ్డి, పిచ్చిమొక్కలు, పాత వస్తువులను తొలగించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రమౌళి, హెడ్‌కానిస్టేబుల్ మల్లేశం, కానిస్టేబుళ్లు సంపత్, రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, ఫారూక్, శ్రీనివాస్ ఉన్నారు.

ముస్తాబాద్, అగస్టు 8: ముస్తాబాద్ ఠాణాలో ఎస్ఐ గణేశ్ ఆధ్వర్యంలో పోలీసులు శ్రమదానం చేశారు. చెత్తను తొలగించారు. గుంతల్లో మట్టిపోసి నింపారు.

ఇల్లంతకుంట, అగస్టు 8: ఇల్లంతకుంట ఠాణాలో ఎస్ఐ కదిరె శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం నిర్వహించారు. సిబ్బందికి పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క రూ మొక్కలు నాటాలని ఎస్ఐ సూచించారు.

మాట్లాడుతున్న సివిల్ జడ్జి రాధిక, చిత్రంలో లోక్ అదాలత్ మెంబర్ చింతోజు భాస్కర్

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి రాధిక జస్వాల్

ముస్తాబాద్ ఆగస్ట్ 8: ప్రతిఒక్కరూ నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సిరిసిల్ల కోర్టు సీనియర్ సివిల్ జడ్జి రాధికా జస్వాల్ పిలుపునిచ్చారు. మండలంలోని సేవాలాల్ తండాలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సివిల్ కేసులను చట్టపరిధిలో పరిష్కరించుకోవాలన్నారు. పంతాలుపట్టింపులకుపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. లోక్ అదాలత్ మెంబర్ చింతోజు భాస్కర్ మాట్లాడుతూ న్యాయవిజ్ఞాన సదస్సుల వల్ల సామాన్యులకు చట్టాలు, కోర్టు వ్యవహారాలపై అవగాహన కలుగుతుందని చెప్పారు. ఇక్కడ ఏజీపీ కీసరి శ్రీనివాస్. పీపీపీ పెంట శ్రీనివాస్, సిరిసిల్ల సీఐ మొగిలి, ఎస్ఐ గణేశ్ ఉన్నారు.

సహకార సంఘాలు దేశానికే ఆదర్శం

- కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- గూడెంలో పెట్రోల్‌పంపు ప్రారంభం

గూడెంలో పెట్రోల్ పంపును ప్రారంభిస్తున్న కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు

ముస్తాబాద్, అగస్టు 8: తెలంగాణలోని సహకార సంఘాలు రైతులకు మెరుగైన సేవలందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచాయని కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. పోతుగల్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో గూడెం, ఆవునూర్ గ్రామాల మధ్య భారత్ పెట్రోలియం సౌజన్యంతో ఏర్పాటు చేసిన డీజిల్- పెట్రోల్ పంపును బీపీసీఎల్ సేల్స్ ఆఫీసర్ మన్వీందర్‌సింగ్, పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు బాపురావుతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో 130 సంఘాలు ఉండగా ఇందులో 129 లాభాల్లో ఉన్నాయని తెలిపారు. కోఆపరేటివ్ బ్యాంకులు జాతీయ బ్యాంకులకు దీటుగా సేవలందిస్తున్నాయని చెప్పారు. కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా 29 సేవలను అందుబాటులోకి తెచ్చామన్నారు. 2014లో 3500 మందికి ఉద్యోగాలు ఇవ్వగా, ఈ ఏడాది 8 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. అందరి సహకారంతో రూ. 50 లక్షల వరకు వ్యక్తిగత రుణాలు ఇచ్చే స్థాయికి ఎదిగిందన్నారు. 2013లో రూ. 2కోట్ల టర్నోవర్‌తో రూ. 70 లక్షల నష్టాల్లో ఉన్న పోతుగల్ సంఘాన్ని తన్నీరు బాపురావు పాలకవర్గం కృషితో రూ 30 కోట్ల టర్నవర్ చేసే స్థాయికి ఎదిగిందని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్‌రావు, మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య, మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ నర్సయ్య, ఎల్లారెడ్డిపేట, కొలనూరు, ముస్తాబాద్ సొసైటీల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మోహన్‌రావు, అన్నం రాజేందర్‌రెడ్డి, పోతుగల్ సంఘం వైస్ చైర్మన్ మెరుగు రాజేశంగౌడ్, డైరెక్టర్లు, గన్నె నర్సింలు, గన్నె మణేమ్మ, వెన్నమనేని లక్ష్మణ్‌రావు, కట్ట బాపురావు, సురభి మాధవరావు, వాల హన్మంతరావు, గంభీరావుపేట బాలమల్లు, అయినేని వెంకట్‌రెడ్డి, సతీశ్‌చందర్‌రావు, బాలవ్వ, సీఈవో కృష్ణ ఉన్నారు.

దివ్యాంగుల సంక్షేమమే సర్కారు ధ్యేయం

జలపతితండా తీజ్ వేడుకల్లో విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి,ఆగస్టు 8: దివ్యాంగుల సంక్షేమమే సర్కారు ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం చందుర్తిలోని రైతు వేదికలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం దివ్యాంగులకు రూ. 50 వేల నుంచి రూ. లక్ష వరకు సబ్సిడీపై రుణాలు ఇస్తుందన్నారు. జిల్లా పరిధిలో 16 వేల పైచిలుకు దివ్యాంగులకు ఉపకరణాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇక్కడ జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఐసీడీఎస్ సీడీపీవో సౌందర్య, సూపర్‌వైజర్ శంకరమ్మ, సఖీ కోఆర్డినేటర్ రోజ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ప్రదీప్‌కుమార్ ఉన్నారు. కాగా, విప్ ఆది శ్రీనివాస్ చందుర్తి పాఠశాల, అంగన్‌వాడీ సెంటర్-1ను సందర్శించారు. చిన్నారులకు అన్నప్రాసన చేశారు. విద్యార్థులతో ముచ్చటించారు. అలాగే సనుగుల పరిధిలోని జలపతి తండా, దేవుని తండాల్లో నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన యువతులు, మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకునే పండుగ తీజ్ అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే ఈ ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం డప్పు వాయిద్యాల మధ్య మొలకెత్తిన గోధుమ బుట్టలతో ఊరేగింపుగా వస్తున్న గిరిజన యువతులతో కలిసి నృత్యం చేశారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, నాయకులు ముస్కు ముకుందరెడ్డి, మాజీ ఎంపీటీసీ మ్యాకల గణేష్, భీమరాజు కనకరాజు, శ్రీనివాస్, రామిని సాయి కృష్ణ, అనిల్, నాగరాజు, చిరంజీవి ఉన్నారు.

రిజిస్ట్రేషన్లలో ఇబ్బందులు లేకుండా చూడాలి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 8: రిజిస్ట్రేషన్‌లో సమస్యలు లేకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ భీమ్యానాయక్ అధికారులకు సూచించారు. గురువారం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించారు. అలాగే రిజిస్ట్రేషన్ ప్రక్రియపై సిబ్బందికి ప్రశ్నలు సంధించి సమాధానాలు రాబట్టారు. అంతకుముందు అల్మాస్‌పూర్‌లో జరిగిన పచ్చదనం-స్వచ్ఛదనం కార్యక్రమానికి హాజరై పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. ఇక్కడ డీటీ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

ఎంపీఈవోలుగా ఉద్యోగోన్నతులివ్వాలి

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 8: 25 ఏండ్లుగా మండల విద్యాధికారుల పోస్టులు ఖాళీ ఉన్నందున సర్వీస్ రూల్స్ అమలు చేసి జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు ఎంఈవోలుగా ఉద్యోగోన్నతి కల్పించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రయోజ సదానందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అర్హులైన స్కూల్ అసిస్టెంట్లకు జేఎల్‌గా పదోన్నతి కల్పించాలన్నారు. జీవో నెంబర్ 11ను సవరించి ప్రాథమిక బీఈడీ చేసిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు టీఎస్ఎచ్ఎం ప్రమోషన్లు కల్పించాలన్నారు. ఇక్కడ మండలాధ్యక్షుడు బాద గోపి, ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, న్న జడల ప్రశాంత్, శ్రీకాంత్ ఉన్నారు.

టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు

ముస్తాబాద్, అగస్టు 8: మండలంలోని గూడెం పాఠశాలలో గురువారం యూనియన్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హన్మంతరెడ్డి, మండలాధ్యక్షులు వోలాద్రి ఎల్లారెడ్డి, అక్కల రమేశ్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మెడికల్ క్యాంపును పరిశీలిస్తున్న ఆర్డీవో

కోనరావుపేట, ఆగస్టు 8: ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో రాజేశ్వర్ సూచించారు. మండలంలోని మామిడిపల్లిలో గురువారం పర్యటించారు. కాలినడకన వెళ్లి డ్రైనేజీలను పరిశీలించారు. మురుగు నీటిలో దోమల నివారణ చర్యలు తీసుకున్న గ్రామపంచాయతీ కార్యదర్శి ముదాం సతీశ్‌ను అభినందించారు. హెల్త్ క్యాంప్‌ను తనిఖీ చేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. సమస్యలను హెచ్ఎం పాపాయ్య ఆర్డీవో దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తహసీల్దార్ విజయ్ ప్రకాశ్‌రావు, ఆర్ఐ రాంచంద్రం, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతిగౌడ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

సిరిసిల్ల 13వ వార్డులో..

సిరిసిల్ల టౌన్, ఆగష్టు 13: జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో గురువారం స్వచ్ఛదనం-పచ్చదనం నిర్వహించారు. మున్సిపల్ అధికారులు ఇంటింటికీ తిరిగి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పారు. స్థానిక ఇంగ్లిష్ యూనియన్ పాఠశాలలో పారిశుధ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇందులో స్థానిక కౌన్సిలర్ జాగిరి శైలు, అర్బన్ బ్యాంకు మాజీ డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ రాజుకుమార్ ఉన్నారు.

మురుగునీటి మళ్లింపు పనులకు మోక్షం

వేములవాడ, ఆగస్టు 8: వేములవాడ కట్టు కాలువ ద్వారా మురుగు నీరు గుడి చెరువులోకి చేరకుండా మళ్లించేందుకు చేపడుతున్న పనులకు శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేయనున్నట్లు బల్దియా అధికారులు తెలిపారు. కట్టు కాలువ నుంచి వచ్చే మురుగు నీటిని గుడి చెరువు ప్రాంగణంలోని రిటైనింగ్ వాల్ వెంట జగిత్యాల బస్టాండ్ వరకు కాలువ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. రూ. 3 కోట్ల విలువైన పనులను హైదరాబాద్ కు చెందిన కాంట్రాక్టర్ భిక్షపతి 29.27 శాతం తక్కువకు దక్కించుకున్నాడు. కాగా పనుల ప్రారంభంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

సుప్రీం తీర్పును స్వాగతిస్తూ సంబురాలు

వేములవాడలో మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

వేములవాడ, ఆగస్టు 8: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ వేములవాడలో గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సంబురాలు జరిపారు. తిప్పాపూర్ నుంచి కోరుట్ల బస్టాండ్ వరకు డప్పు చప్పుళ్ల మధ్య బైక్ ర్యాలీ తీశారు. కోరుట్ల బస్టాండ్‌లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలించడం ఆనందంగా ఉన్నదన్నారు. ఢిల్లీ నుంచి ఈనెల 13న మందకృష్ణ మాదిగ హైదరాబాద్‌కు వస్తున్న సందర్భంగా చేపట్టే విజయోత్స్ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గుండ ధామస్, ఆవునూరు ప్రభాకర్, బొడ్డు రాములు, కానాపురం లక్ష్మణ్, నేదురి నర్సయ్య, ఎలగందుల భిక్షపతి, బొల్లారం చంద్రమౌళి, శ్రీనివాస్, బే స్ కు మార్, కమలాకర్, చంద్రమౌళి, సతీశ్, మ నోజ్, అరుణ్, స్వామి, శంకర్, బాబు ఉన్నారు.

బాధితులకు సత్వర సేవలందించాలి

- సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్
- భరోసా సెంటర్ సందర్శన

సిరిసిల్లలోని భరోసా సెంటర్‌లో బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ

సిరిసిల్ల టౌన్, ఆగష్టు 8: భరోసా కేంద్రంలోని బాధితులకు సత్వర సేవలు అందించాలని జిల్లా ఎస్పీ అఖిల్‌మహాజన్ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌ను సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. లైంగిక దాడులకు గురైన బాధితులకు సహాయ, సహకారాలు అందించాలని, జిల్లాలో ఎక్కడైనా పొక్సో, లైంగికదాడి కేసుల్లోని బాధితులను నేరుగా భరోసా కేంద్రానికి అధికారులు తీసుకొచ్చిన వెంటనే చట్ట ప్రకారం వారికి సూచనలు, సలహాలు అందించాలన్నారు. పరిహారం అందించేందుకు వివిధ డిపార్ట్‌మెంట్ల అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. భరోసా కేంద్రం ద్వారా అందుబాటులోని సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని నిర్దేశించారు. సీఐ కృష్ణ, శ్రీనివాస్, ఎస్ఐ జ్యోతి, భరోసా సెంటర్ కోఆర్డినేటర్ శిల్ప, లీగల్ సపోర్ట్ పర్సన్ అనంత, సపోర్ట్ పర్సన్ స్వభావతి, మల్లీశ్వరి, ఏఎన్ఎం పవణీత ఉన్నారు.

స్కూల్‌కు మైక్‌సెట్ వితరణ

మైక్‌సెట్ అందజేస్తున్న మహేందర్‌రెడ్డి

కోనరావుపేట, ఆగస్టు 8: కోనరావుపేట జిల్లా పరిషత్ పాఠశాలకు వీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ వంగ మహేందర్‌రెడ్డి రూ.20వేల విలువైన మైక్‌సెట్ ను వితరణ చేశారు. గురువారం స్కూల్ ఆవరణలో హెడ్మాస్టర్ ఆడ